డా॥ బి. వి. పట్టాభిరామ్

# ఎదగడానికి 7 మెట్లు

2

ఆత్మవిశ్వాసం

స్వయంకృషి

దేశభక్తి

ఆత్మాభిమానం

మనోబలం

పట్టుదల

క్రమశిక్షణ



360.922
పట్టాబి - ఎదగ
128608

## పట్టుదల

ఎమెస్కో

# పట్టుదల

తొమ్మిదేళ్ళ అమ్మాయి, తండ్రితో ఒక స్నేహితుడి ఇంటికి వెళ్ళింది ఆయన తన ముగ్గురు అబ్బాయిల్ని పరిచయం చేసాడు వాళ్ళేం చదువుతున్నారో చెప్పాడు

"మరి మీకు అమ్మాయిలు లేరా?" అని ఆ అమ్మాయి అడిగింది

"లేకేం ఇద్దరున్నారు" అన్నాడాయన

"వాళ్ళేం చదువుతున్నారు?" అని అడిగింది ఆ అమ్మాయి అమాయకంగా



"చదువా? ఆడపిల్లకా? భళ్ళున నవ్వాడు

"ఏం ఎందుకు చదవకూడదు?"


"భలేదానివే ఆడది ఊళ్ళేలాలా? ఊరేగాలా? మొగుడికి ఇంత వండి పెడితే చాలు" అని మళ్ళీ గట్టిగా నవ్వాడు.

"మరి మా నాన్న చదివిస్తున్నాడు కదా" అంది

"పాపా! ష్ మాట్లాడకు. మనదేశంలో కొన్ని పద్ధతులింతే! అని తండ్రి నచ్చజెప్పి ఇంటికి తీసుకొచ్చేశాడు


అంతా అయోమయంగా అనిపించింది ఆ అమ్మాయికి

ఆ అమ్మాయి పేరు ఇందిరా ప్రియదర్శిని



ఇందిరా ప్రియదర్శిని 1917 నవంబరు 19న అలహాబాద్‌లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, తల్లి కమలకు జన్మించిన ఏకైక పుత్రిక నెహ్రూ మనదేశానికి ప్రధమ ప్రధానమంత్రి అని మీకు తెలుసు తాతగారు మోతీలాల్ నెహ్రూ, అలహాబాద్‌లో పేరున్న న్యాయవాది


నెహ్రూ నివసించే ఇంటిపేరు "ఆనందభవన్" ఆ ఇంటికి వచ్చేపోయే అతిధులు ఎక్కువే



ఇంటికొచ్చిన అతిథులతో కొందరు పెద్దలు, నెహ్రూతో ఒక్క ఆడపిల్లతో సరిపుచ్చుకుంటే ఎలా? నీకు కనీసం ఒక్క అబ్బాయి పుట్టాలి” అని సలహా ఇచ్చారు  దానికి మోతీలాల్ కలగజేసుకుని, “మా ఇందిర వందమంది అబ్బాయిల పెట్టు” అని గట్టిగా చెప్పారు


ఇందిర తల్లి కమల మహాభక్తురాలు  భారతీయ సంస్కృతి గురించి అనేక కథలు చెప్పేది  సద్గురువుల చరిత్రలు, కథలు చెప్పి, ఇందిరకు సత్యము, ధర్మము, శాంతి, ప్రేమల గురించి బోధించేది

ఇందిర మేనత్తలు
విజయలక్ష్మి పండిట్,
కృష్ణ పండిట్‌లకు కూడా
ఇందిరంటే వల్లమాలిన ప్రేమ



ఇందిర ఐదేళ్ళ వయసుండగా, మొట్టమొదటిసారిగా మహాత్మగాంధీ సబర్మతి ఆశ్రమంలో చూసింది. ఆ వాతావరణం ఆమెకెంతో ప్రశాంతంగా అనిపించింది  గాంధీజీ మాటల ఎంతో నచ్చాయి

ఆరోజు నుండి వారానికి ఒక్కసారైనా ఆశ్రమానికి నాయనమ్మతో, తల్లితో కలిసివెళ్ళి భజనలు చేసి వచ్చేది  ఒక్కోవారం నాయనమ్మ బద్ధకించినా పట్టుబట్టి ఆమెను ఆశ్రమానికి తీసుకువెళ్ళేది. ఆమె పట్టుదల గురించి ఆ ఇంట్లో అందరికీ తెలుసు.



దురదృష్టవశాత్తూ ఇందిర తల్లి కమలా నెహ్రూకు క్షయవ్యాధి సోకింది ఆరోజుల్లో భారతదేశంలో క్షయవ్యాధికి తగిన మందులు లేవు. అందుచేత యూరపు వెళ్ళవలసివచ్చింది

1926లో నెహ్రూ భార్యను, కుమార్తెను తీసుకుని స్విట్జర్లాండులోని జెనీవా పట్టణం వెళ్ళాడు అక్కడ వారంతా ఫ్రెంచి మాట్లాడుతారు



నెహ్రూ తన పనులమీద దేశాలు తిరుగుతూ ఉండేవాడు ఇంట్లో తొమ్మిదేళ్ళ ఇందిర, జబ్బుతో ఉన్న తల్లిని చూసుకుంటూండేది

ఇందిర ఇంగ్లీషు భాషలో చక్కగా మాట్లాడేది కానీ అక్కడివారికి ఇంగ్లీషు అంత బాగా రాదు అక్కడ వారంతా ఫ్రెంచి భాషలో మాట్లాడతారు తల్లిని ఆసుపత్రికి తీసుకెళ్ళాలన్నా, బయటకు వెళ్ళి వస్తువులు కొనుక్కు రావాలన్నా ఫ్రెంచి వచ్చితీరాలి


ఇందిర పట్టుదలతో మూడునెలల్లో ఫ్రెంచి నేర్చుకుంది



తల్లితోనేవున్న ఇందిర జెనీవాలోని ఒక పాఠశాలలో చేరింది ఆ పాఠశాలలో ఆరోజుల్లో విదేశీయులను తక్కువగా చూసేవారు


అయితే ఇందిర తన తెలివితేటలతో చదువులో, ఆటపాటల్లో ఎప్పుడూ ముందుండేది తల్లి ఆరోగ్యం సరిగాలేకున్నా, ఎంతో పట్టుదలతో చదువుకునేది దానితో అక్కడ ఉపాధ్యాయులందరూ ఆమెను అభిమానించేవారు.

ఆమె ఏ రంగంలో అడుగుపెట్టినా ఆ రంగంలో అందరికన్నా ముందుండాలని ఎప్పుడూ చెబుతుండేది



తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ స్వాతంత్ర్యపోరాటంలో ఎప్పుడూ తలమునకలై వుండేవారు తండ్రి దగ్గరగా లేకపోవడం, తల్లి అనారోగ్యం ఇవేమీ ఇందిర చదువుకు అడ్డంకాలేదు పట్టుదలతో అనుకున్నది సాధించే తత్త్వం ఆమెలో ఉండటంవల్ల ఇందిర అన్నివిషయాల్లో మగపిల్లలతో సమానంగా రాణించేది

కమల కొంచెం ఆరోగ్యం కుదుటపడ్డాక వారు భారతదేశం వచ్చారు ప్రశాంతమైన చల్లని వాతావరణం ఉండాలని వైద్యులు సలహా ఇచ్చారు




వైద్యుల సలహా మేరకు కమలా నెహ్రూను చల్లని ప్రాంతమైన ముస్సోరిలో ఉంచారు. తల్లికి తోడుగా ఇందిరను ఉంచారు పదేళ్ళ ఇందిర తల్లికి సపర్యలు చేస్తూ చదువుకునేది.

స్వాతంత్ర్య సమర సందర్భంగా నెహ్రూ అనేక సభలు సమావేశాలలో పాల్గొనటంతో పాటు జైలు శిక్షలు కూడా అనుభవించాడు జైలు నుండి కూడా కూతురికి ఉత్తరాలు రాసేవాడు

వ్యక్తి నిర్మాణం, వ్యక్తిత్వ వికాసం వంటి విషయాలు, రామాయణం, మహా భారతం, భాగవతంలోని పాత్రల గొప్పతనం గురించి రాసేవారు. ప్రపంచ చరిత్ర గురించి అనేక విషయాలు రాసేవారు.

ఆ ఉత్తరాలద్వారా ఇందిర ఎంతో విజ్ఞానాన్ని పొందింది ఆమె తర్వాతకాలంలో గొప్ప నాయకురాలిగా ఎదగడానికి ఆ ఉత్తరాలు ఉపయోగపడ్డాయి

ఆ ఉత్తరాలే తరువాత పుస్తకాలుగా వెలువడి ఎంతో ప్రచారం పొందాయి



అనంతరం ఇందిర ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ వెళ్ళి పట్టుదలతో చదువు పూర్తిచేసింది  ఇండియా వచ్చాక 1942 మార్చి 26న ఫిరోజ్‌గాంధీతో వివాహం జరిగింది. ఆనాటి నుండి ఇందిరాగాంధీగా మారింది  వారికి ఇద్దరు అబ్బాయిలు  రాజీవ్‌గాంధీ, సంజయ్‌గాంధీ


భర్త కూడా స్వాతంత్ర్య సమరంలో నిమగ్నమవటంతో ఇందిరాగాంధీ కూడా రాజకీయాల్లో చురుకుగా పాల్గొన సాగింది



తండ్రితోపాటు విదేశాలు వెళ్ళి అక్కడి పరిస్థితులను అధ్యయనం చేసింది

1947లో మనకు స్వాతంత్ర్యం వచ్చాక ఇందిర రాజకీయాల్లో మరింత చురుకైన పాత్ర వహించింది. తండ్రి నెహ్రూ ప్రధానమంత్రి కావటంతో భారతదేశ పరిస్థితులను మరింత బాగా అవగాహన చేసుకుంది ఆమె అనేక పదవులు కూడా నిర్వహించింది

తండ్రి మరణానంతరం (27 మే 1964) లాల్‌బహదుర్ శాస్త్రి ప్రధానమంత్రిగా ఎన్నికయ్యారు ఆయన మంత్రివర్గంలో ఇందిరాగాంధీ సమాచారశాఖ మంత్రిగా పదవిని అలంకరించారు ఆ పదవిని ఎంతో బాగా నిర్వహించారు. లాల్‌బహదుర్ ఆకస్మిక మరణంతో అందరూ ముక్తకంఠంతో ఇందిరాగాంధీ ప్రధానమంత్రి కావాలని కోరుకున్నారు




ఇందిరా గాంధీ, ప్రధానమంత్రిగా చేపట్టిన కార్యక్రమాలు చరిత్రలో శాశ్వతంగా ఉంటాయి నిరుపేదలపట్ల ఆమెకు గల ప్రేమే 'గరీబీ హటావో (పేదరికాన్ని పారద్రోలండి)' అనే కార్యక్రమానికి నాంది అయింది

భారతదేశపు ప్రధమ మహిళా ప్రధానిగా ఆమె చేపట్టిన కార్యక్రమాలు, మనదేశ ప్రజలేకాదు, విదేశీయలు సైతం ప్రశంసించారు

తనపార్టీలోనే ఎందరో నాయకులు ఆమె చేపట్టిన కార్యక్రమాలను వ్యతిరేకించారు. అయినా పట్టువిడవకుండా ఇందిర అనుకున్నపనులు సాధించేవారు ఏ ఒత్తిడికి లోనయేవారు కారు

భారతదేశ చరిత్రలో ఇందిర అంత సమర్ధరాలైన నాయకురాలు లేరని పేరు తెచ్చుకున్నారు



ఉక్కుమహిళగా పేరుపొందిన ఇందిరాగాంధీ కీర్తిప్రతిష్ఠలు భరించలేని కొందరు ముష్కరులు ఆమెను 1984 అక్టోబరు 31న ఆమె ఇంట్లోనే కాల్చిచంపారు.

భారతరత్నగా ప్రజలు, ప్రభుత్వంచే గుర్తించబడిన ఇందిరాగాంధీ జీవితం భారతదేశంలోని ప్రతి ఆడపిల్లకూ, ఆమె తల్లిదండ్రులకు కనువిప్పు కలిగిస్తుందనటంలో ఎటువంటి సందేహంలేదు



## ఎదగడానికి ఏడుమెట్లు

ఎంత అందమైన బంగారు నగకైనా తయారీ సమయంలో కొలిమిలో కాలక తప్పదు. ఆపైన సుత్తి దెబ్బలు, సూది పొడుపులు కూడా తప్పవు. అప్పుడే అది అందమైన ఆభరణం అవుతుంది.

అదేవిధంగా బాలబాలికలు విజయం సాధించాలంటే ఏడు లక్షణాలు అలవాటు చేసుకోవాలి.

ఏ వ్యక్తికైనా విజయానికి మొదటి మెట్టు **క్రమశిక్షణ**. క్రమశిక్షణ కలవారు ఏ పనినైనా సాధించగలరు. దానికి తోడు **పట్టుదల** ఉంటే ఇక తిరుగులేదు.

విజయసాధనలో కొన్ని సమస్యలు తప్పవు. అదరక, బెదరక **మనోబలంతో** ముందుకు సాగాలి. కష్టాలు కలిగినప్పుడు ప్రయత్నం విరమించకూడదు. నిరుత్సాహపడకూడదు.

ఎన్ని అవాంతరాలు వచ్చినా **ఆత్మాభిమానం** వదలకూడదు. మన విలువలు కాపాడుకోవాలి.

మనదేశానికి మనమేం చెయ్యగలమో ఆలోచించి **దేశభక్తితో** ముందుకు సాగిపోవాలి.

విజయం అనేది గమ్యంకాదు. అదొక నిరంతర ప్రయాణం.

అందుకే ప్రతిక్షణం **స్వయంకృషితో** ఎవరికివారే ప్రేరణ కలిగించుకుంటూ సాగిపోవాలి.

విజయానికి చివరి మెట్టు అయిన **ఆత్మవిశ్వాసం** మీ వైఖరిగా మారి చివరకు విజయం సాధించగలరు. విజయం మీదే.

ఎప్పుడూ మీతోనే ఉండే మీ



Edhagadaniki Edu metlu-2
**PATTUDALA**
by
**Dr. B.V. Pattabhi Ram**

First Published in January, 2005
Artwork by **Srikhar**
Designed by **Purushoth Kumar**
Printed at **Sai Srinivasa Printers**, Hyd.
Published by **EMESCO BOOKS**
Eluru Road, VIJAYAWADA-2
Ph : 0866- 257 7498

Price : Rs.**30/-**